క్లుప్తంగా

షుగర్, బీపీ పరీక్షలు



రామడుగు: మండలంలోని గుండి గ్రామంలో ఆదివారం గోపాల్‌రావుపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. 110 మందికి పరీక్షలు నిర్వహించగ 42 మందికి బీపీ, షుగర్ ఉన్నట్లు నిర్ధారణ జరిగిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కర్ర ప్రభాకర్‌రెడ్డి, మాజీ జోన్ చైర్మన్ కర్ర శ్యాంసుందర్‌రెడ్డి, కొడిమ్యాల వెంకటరమణ, ప్రతినిధులు రాంపల్లి శ్రీనివాస్, పాకాల మోహన్, బేతి రాజిరెడ్డి, పవన్‌రెడ్డి, ఎంపీటీసీ మద్ది శ్యాంసుందర్‌గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ పరామర్శ



మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

సైదాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతిచెందినవారి కుటుంబాలను కరీంనగర్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ చైర్మన్ పొన్నం ప్రభాకర్ ఆదివారం పరామర్శించారు. వెంకెపల్లి ఈర్ల బండ వద్ద గౌడకులస్థులతో ఆత్మీయంగా మాట్లాడుతూ సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్, సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, ఎంపీటీసీలు చాడ చైతన్య కొండారెడ్డి, లంక దాసరి అరుణ మల్లయ్య, ఎండీ చాంద్ పాషా, రాజ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం



గంగాధర: నగదు అందిస్తున్న విజయేందర్‌రెడ్డి

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామానికి చెందిన అనిల్ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య చికిత్స కోసం తోటి మిత్రులు, పదో తరగతి పూర్వ విద్యార్థులు కలిసి రూ.35 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ శ్రీధర్ రెడ్డి, మెరుగు సంతోష్, బుర్ర శ్రీనివాస్, బుర్ర శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గంగాధర: మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామానికి చెందిన గంగాధర వెంకవ్వ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి కొత్త జయపాల్‌రెడ్డి మిత్రమండలి తరుపున ఆదివారం సర్పంచ్ కంకణాల విజయేందర్‌రెడ్డి రూ.ఐదువేలు అందజేశారు. కొద్ది సంవత్సరాలుగా గ్రామంలో ఎవరూ మృతి చెందినా వారి కుటుంబానికి మిత్రమండలి తరుపున ఆర్థికసాయం అందిస్తున్నామని సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనివాస్, దశరథం, బుర్ర అజయ్, శ్యామ్ సాయి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు పనిచేయాలి



సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట: కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త పని చేయాలని నాయకులు కంటగూరి బుచ్చిరెడ్డి, ప్యాట రమేశ్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో హుజూరాబాద్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీ ఎవరికి టికెట్ కేటాయించినా గెలుపు కోసం, అంతర్గత విభేదాలు పక్కన బెట్టి సమష్టిగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, సాయిని రవి, పుల్లూరి సదానందం, పింగిళి రాకేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు విరమణ సహజం



శంకరయ్యను సన్మానిస్తున్న సమితి సభ్యులు

రామడుగు: ఉద్యోగులకు పదవి విరమణ సహజమని, వారు అందించిన సేవలు గుర్తుండి పోతాయని జగిత్యాల జిల్లా ధర్మపురి ఎల్ఐసీశాఖ మేనేజర్ భీరెడ్డి ప్రేమ్‌సాగర్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎల్ఐసీ బ్రాంచ్‌లో పదవీ విరమణ పొందిన దాసరి శంకరయ్యను ఆదివారం వెదిర గ్రామ సమన్విత సహాయ సమితి సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సమన్విత సహాయ సమితి అధ్యక్షుడు గాజుల ఆనందం, వీడీసీ నాగుల రాజశేఖర్‌గౌడ్, సమితి సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వెన్కెపల్లి ఉన్నత పాఠశాల 1998-99 పదో తరగతి విద్యార్థులు



మొలంగూర్ జెడ్పీహెచ్‌ఎస్ 1988-89 పదో తరగతి విద్యార్థులు

సైదాపూర్: వెన్కెపల్లి ఉన్నత పాఠశాల 1998–99 పదో తరగతి విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. న్యాయవాది, వెంకెపల్లి ఎంపీటీసీ జంపాల సంతోష్, కోహెడ డీటీ గడ్డం సురేందర్, అనగోని శ్రీనివాస్, సర్పంచ్ కొండ గణేశ్, రమేశ్ ఆధ్వర్యంలో ఇరవై నాలుగేళ్ల తర్వాత కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు, ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. గురువులను సన్మానించి పాదాభివందనం చేశారు. పాఠశాల చరిత్రను కొనియాడారు. పాఠశాలలో చదువుకున్నవారు దేశంతో పాటు విదేశాలలో స్థిరపడి కీర్తి సాధించారని అన్నారు. కార్యక్రమంలో గురువులు రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, సమ్మయ్య , జూనియర్ అసిస్టెంట్ ఏజాజ్ , అటెండర్ లక్ష్మి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ జెడ్పీహెచ్‌ఎస్ 1988–89 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా అందరూ ఒక్కచోట చేరి ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈకార్యక్రమంలో విద్యనేర్పిన గురువులను సన్మానించారు.

● **10న నేత్ర వైద్య శిబిరం**

మానకొండూర్: మండలంలోని కొండపల్కలలో 10న ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నామని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. రేకుర్తి కంటి ఆసుపత్రి, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ శిబిరం నిర్వహిస్తామని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

● **భారత వైమానిక దళ దినోత్సవం**

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగపూర్ వీఎస్‌ఆర్ డిగ్రీ కాలేజీలో ఆదివారం భారత వైమానిక దళ దినోత్సవం నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.హనుమకుమార్ తెలిపారు. విద్యార్థులు సైన్యంలో చేరాలని సూచించారు.

● **నేడు శంకుస్థాపన, ప్రారంభోత్సవం**

మానకొండూర్: మండలంలోని అన్నారం గ్రామంలో సోమవారం అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నారని జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ తెలిపారు. వారసంత, జీపీ, యాదవ సంఘం ఫంక్షన్ హాల్, సీసీరోడ్లు ప్రారంభోత్సవం, పద్మశాలీ సంఘం భవనానికి శంకుస్థాపన చేస్తారని కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి

• చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర: బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామంలో శ్మశాన వాటిక, సీసీరోడ్లు, హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఇతర పనులకు శంకుస్థాపన, అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు వచ్చిపోయే నాయకుల మాటలు నమ్మొద్దని ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నందుకు మరోసారి అవకాశం ఇవ్వాలన్నారు. అనాథ పిల్లలకు బూర్గుపల్లి గ్రామంలోని తన ఇంట్లో ఎమ్మెల్యే దుస్తులు అందజేసిన అనంతరం వారితో కలిసి భోజనం చేశారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

రైతులకు పరిహారం చెక్కులు అందజేత

చొప్పదండి: మోతె రిజర్వాయర్‌కు బదులుగా వరదకాలువ నుంచి ఓటీ కాలువలను నిర్మిస్తే గంగాధర, రామడుగు, చొప్పదండి మండలాల్లో దాదాపు 30 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సౌకర్యం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గంగాధర మండలం బూరుగుపల్లిలో ఆదివారం అయా మండలాల్లోని గ్రామాల్లో భూములు కోల్పోతున్న రైతులకు రూ.50 కోట్ల పరిహారం చెక్కులను రైతులకు అందజేశారు. మోతె ప్రాజెక్టు నిర్మాణంతో 11 గ్రామాలు ముంపునకు గురికావాల్సి వచ్చేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మోతె రిజర్వాయర్ సమస్యను దృష్టికి తీసుకెళ్లడంతో దాన్ని రద్దు చేసి రూ.248 కోట్లతో కాలువల నిర్మాణం చేపట్టి సాగునీరు అందించే గొప్ప పథకం చేపట్టారని, కాలువల నిర్మాణంతో ఆయా మండలాల పరిధిలోని భూములు సాగులోకి వచ్చి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, కొత్త గంగారెడ్డి, అప్పిడి సౌజన్య, బండ అజయ్‌రెడ్డి, పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేసింది బీఆర్‌ఎస్

రామడుగు: రాష్ట్రంలోని గ్రామాలను అభివృద్ధి చేసింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని గోపాల్‌రావుపేటలో పలు కులసంఘాల భవనాలు, దత్తోజీపల్లిలో సీసీ రోడ్డు పనులకు ఆదివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. చొప్పదండి ఎమ్మెల్యేగా అభివృద్ధి చేశాను, మళ్లీ అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు బండ అజయ్‌రెడ్డి, సర్పంచ్‌లు జవ్వాజీ శేఖర్, ఒంటెల అమరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట్ల వెంకట్‌రెడ్డి, కలిగేటి లక్ష్మణ్ పాల్గొన్నారు.

హుజూరాబాద్ జిల్లా ఏర్పాటుకు సహకరించాలి

హుజూరాబాద్: హుజూరాబాద్ కేంద్రంగా పీవీ జిల్లా ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ ఆదివారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు పీవీ జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ దృష్టికి జిల్లా ఏర్పాటు విషయం తీసుకెళ్లాలని, ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో పీవీ జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు వర్దినేని రవీందర్‌రావు, వేల్పుల రత్నం, పల్కల ఈశ్వర్ రెడ్డి, ఎండీ ముజాహిద్ హుస్సేన్, వేల్పుల ప్రభాకర్, చందుపట్ల జనార్దన్, సదానందం, పొడిశెట్టి వెంకట్రాజం, లక్ష్మణమూర్తి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్ష మేరకు జిల్లా ఏర్పాటు చేయాలి

జమ్మికుంట: రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం 31 జిల్లాలను ఏర్పాటు చేశారు, అందులో భాగంగా ప్రజల ఆకాంక్ష మేరకు హుజూరాబాద్ జిల్లా ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి పెద్దిరెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల ఆవరణలో జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాల ఏర్పాటుతో మెడికల్ కళాశాల, పరిశ్రమలు, ఐటీ వంటివి వస్తాయని, స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. హుజూరాబాద్‌కు పీవీ జిల్లా పేరు పెట్టాలని ప్రాంత ప్రజల ఆకాంక్ష అని, బీఆర్‌ఎస్‌లో ఉన్నా ప్రజలను చైతన్యం చేయడానికి వ్యక్తిగతంగా హాజరయ్యారని, జిల్లా ఏర్పాటుపై అధికార పార్టీ భవితవ్యం ఆధారపడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు కోడిగూటి మొగిలయ్య, శ్యాంసుందర్, కేదారీశ్వర్, సారభద్రస్వామి, సురేందర్, చంద్రమోహన్, సురేష్‌కుమార్, రమేష్, నరహరి, రవిందర్, ఓదేలు, రాజు, మురళి, ప్రజా సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వినోద్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు



మాట్లాడుతున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి

పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు



రాజిరెడ్డిని సన్మానిస్తున్న యువకులు



స్రవంతిని సన్మానిస్తున్న గ్రామస్తులు

గన్నేరువరం: పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాధించవచ్చని టీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. మండలంలోని గుండ్లపల్లికి చెందిన వేల్పుల అజయ్ ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడంతో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ఒంటెల సంపత్‌రెడ్డితో కలిసి సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. నేటి యువత లక్ష్యసాధన కోసం పట్టుదల, అంకితభావంతో ముందుకు సాగాలని, అప్పుడే విజయం వరిస్తోందన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువత ఆత్మ విశ్వాసంతో ప్రణాళికబద్ధంగా చదవాలన్నారు. మండలంలో పోలీస్ ఉద్యోగాలను సాధించినవారికి అభినందనలు తెలిపారు. కారోబార్ జేపీ, వెల్పుల కొమురయ్య, కాల్వ కనకయ్య, జుట్టు శంకర్ పాల్గొన్నారు.

హుజూరాబాద్: ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించినవారు గ్రౌండ్‌లో శిక్షణ ఇచ్చిన కోచ్ కొన్నె రాజిరెడ్డిని ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఘనంగా సన్మానించారు. తల్లిదండ్రులు, గురువులు, కోచ్‌ను గుర్తుపెట్టుకుంటామని ఉద్యోగంలో మంచి క్రమశిక్షణతో పని చేస్తామని సుంకరి సంజయ్, ఎండీ ఫైజల్, సుంకర అనిల్‌కుమార్, ఎస్‌డీ వసీం అక్రమ్, బండి శేశ్‌కుమార్, మెరుగు హరీశ్ పేర్కొన్నారు. అనంతరం యువకులను వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముల గోవర్ధన్, సీహెచ్ శ్రీనివాస్‌రెడ్డి, మతిన్, సారయ్య, శిల్పి శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, విద్యానంద్, వేణు, ముక్క రమేశ్, పాక సతీశ్, పాల్గొన్నారు.



అజయ్‌ని సన్మానిస్తున్న భాస్కర్, సంపత్‌రెడ్డి

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్‌లో కానిస్టేబుల్‌గా ఎంపికైన యువకులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. రాయవేని రాజు, వెదిర సంతోశ్, బుసనవేని వెంకటేశ్, గండికోట కళ్యాణ్‌ను ఉద్యోగాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారని ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ కొనియాడారు. దేశాయిపేటలో మొదటిసారి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన సింగిరెడ్డి స్రవంతిని ఎంపీటీసీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తైక్వాండో సీనియర్ విద్యార్థులుగా స్పోర్ట్స్ కోటాలో కానిస్టేబుల్‌గా ఎంపికైన జంజూరి లహరి, పులి మాధవిని తైక్వాండో అసోషియేషన్ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి గందె సంతోశ్, జిల్లా అధ్యక్షుడు దొంతుల మనోహర్, గౌరవ అధ్యక్షుడు గుర్రం ఆనందరెడ్డి, శ్రీగాధ సంతోశ్ అభినందించారు. చొప్పదండి పట్టణంలో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన 12 మంది యువకులను మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ సన్మానించారు. కార్యక్రమంలో తోట కోటేశ్, చేపూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి పాలకులకు గుణపాఠం చెప్పాలి

గంగాధర: బీఆర్‌ఎస్ పాలనలో అవినీతికి అంతులేకుండా పోతుందని మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ అన్నారు. మండలంలోని కొండాయిపల్లి, వెంకటాయిపల్లి, ర్యాలపల్లి, చర్లపల్లి గ్రామాల్లో ఆదివారం పర్యటించారు. రాబోయే ఎన్నికల్లో అవినీతి పాలకులను చిత్తుగా ఓడించి గుణపాఠం చెప్పాలని, బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వెంట నాయకులు పెరుక శ్రావణ్‌కుమార్, కోల అశోక్, ఎడవెల్లి శశిధర్‌రెడ్డి, మల్యాల వినయ్‌సాగర్,రాము,రేండ్ల శ్రీనివాస్, రాజిరెడ్డి, రాజు,రాజశేఖర్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న శోభ

● **ఆత్మగౌరవ సభకు తరలిన నాయకులు**

మానకొండూర్/ఇల్లందకుంట: సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన ముదిరాజ్‌ల ఆత్మగౌరవ బహిరంగ సభకు మానకొండూర్, ఇల్లందకుంట మండలాల నుంచి ముదిరాజులు తరలివెళ్లారు. మానకొండూరు మండల కేంద్రంలోని బస్టాండు వద్ద మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మండల అధ్యక్షుడు గొల్ల శ్రీనివాస్ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఏళ్లుగా ముదిరాజ్‌లను అణగదొక్కుతూ చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించకుండా జాతిని నిర్వీర్యం చేశారని, రాజ్యాంగం పరంగా రావాల్సిన రిజర్వేషన్లను పక్కకు పెట్టి అన్యాయం చేశారని హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి జేకే అన్నారు. వెళ్లిన వారిలో రాజయ్య, సారంగం, రాజు, సాంబరాజు, రవి, శ్రీను,రమేశ్, సాగర్ ఉన్నారు.

నియామకం

గంగాధర: మండలంలోని ర్యాలపల్లి గ్రామానికి చెందిన రాగల్ల గణేశ్‌ను బీఆర్‌ఎస్ యూత్ విభాగం మండల ఉపాధ్యక్షుడిగా మండలశాఖ అధ్యక్షుడు సుంకె అనిల్ నియమించారు. ఈసందర్భంగా నియామకానికి సహకరించిన నాయకులకు గణేశ్ కృతజ్ఞతలు తెలిపాడు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తానన్నారు.

ఉత్సవ కమిటీ

మానకొండూర్: మండల కేంద్రంలోని గణేశ్‌నగర్ దుర్గామాత ఉత్సవ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా నందగిరి నాగాంజనేయులు, అధ్యక్షుడిగా నందగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఇజ్జగిరి అనిల్, బొమ్మరవేని అక్షయ్, కోశాధికారిగా బుర్ర నిలేశ్, ప్రధాన కార్యదర్శులుగా బుర్ర సత్యనారాయణ, నందగిరి సంతోష్, ఆడెపు ప్రశాంత్, కార్యదర్శులుగా సాయికుమార్, సతీష్, రాజు, సంతోష్, ఆకాశ్, అభిరామ్, విష్ణువర్ధన్, పవన్ తేజ, దీపక్, గణేశ్, వంశీ, కార్యవర్గ సభ్యుడిగా ఇస్కుల్ల అంజయ్య ఎన్నికయ్యారు.

కురుమ సంఘం

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంట వార్డు కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, జమ్మికుంట గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు ఏగిత రవీందర్ ఆధ్వర్యంలో అబాది జమ్మికుంట కురుమ యూత్ సంఘాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోవింద సంతోష్, ప్రధాన కార్యదర్శిగా ఏగిత అఖిల్, ఉపాధ్యక్షుడిగా కొమ్మురాజు, సహాయ కార్యదర్శిగా కోరే రంజిత్, కోశాధికారిగా కొమ్ము విజయ్, ముఖ్య సలహాదారుడిగా కొమ్ము అశోక్‌తోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ దయ్యాల సదానందం, కుల పెద్దమనిషి కొమ్ము రాజయ్య, హుజూరాబాద్ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఏగిత నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం తిమ్మాపూర్ అధ్యక్షుడిగా శ్రీధర్

తిమ్మాపూర్: తిమ్మాపూర్ మండలం ఆర్యవైశ్య కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా నీరుమల్ల శ్రీధర్ ఉపాధ్యక్షుడిగా వెలిశాల సాంబమూర్తి, శివరాత్రి రమేష్ కార్యదర్శిగా నార్ల అశోక్ కోశాధికారిగా రమణ, ప్రశాంత్ సలహాదారులుగా వీరేశం, రాజేంద్రప్రసాద్, పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు వ్యవస్థాపకులు మధుసూదన్ తెలిపారు.

గోపాల్‌రావుపేటను మండల కేంద్రంగా ప్రకటించాలి

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి, చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ మేడిపల్లి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామస్తులు కొన్ని రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాన్ని ఆదివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి గ్రామానికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ప్రకటించకపోవడం సరికాదన్నారు. చొప్పదండి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మూడు మాసాల్లో మండల కేంద్రంగా ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శిబిరంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్యప్రసన్న, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులుగౌడ్, ఉపసర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న మేడిపల్లి సత్యం

శాంకరి దేవాలయం సందర్శన



దేవాలయం ఎదుట ఆలయ కమిటీ సభ్యులు

గన్నేరువరం: మండలంలోని శ్రీమానసాదేవి ఆలయంలో 18 నుంచి 20వ తేదీ వరకు శ్రీచక్ర ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో భాగంగా మానసాదేవి ఆలయ ప్రధాన అర్చకుడు మామిడాల నాగసాయిశర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీలంక దేశంలోని శాంకరిమాత దేవాలయాన్ని ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఇటీవల భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లోని 17 దేవాలయాలను సైతం సందర్శించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చంద్రారెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి ఆంజనేయులు, ఉప సర్పంచ్ జంగిటి ప్రకాశ్, రాజు, బద్దం శ్రీచరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి: అసెంబ్లీ ఎన్నికలకు ముందు చొప్పదండి పట్టణ బీజేవైఎం నాయకులు ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. నాయకత్వ లోపమో, నాయకుల మధ్య విభేదాలో గానీ దశాబ్ద కాలంగా ఏబీవీపీ, బీజేవైఎం విభాగాల్లో సేవలు అందిస్తూ వచ్చిన నాయకులు ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భారతీయ యువ మోర్చా పట్టణ శాఖ అధ్యక్షుడు తాడూరి శివకృష్ణ, బీజేపీ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు సిరిపురం శ్రీనివాస్, యువమోర్చా నాయకులు సాయిగణేశ్, సాధన్, శ్రీకాంత్, సంపత్, చందు, అనిల్, రాజు, రాజేందర్, రాకేశ్, అనిల్, సాయి, కోటేశ్, సంతోశ్, మనీశ్ రెడ్డి, శ్రీనివాస్, కిరణ్, పవన్, బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు లోక రాజేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, ఆరెళ్ళి చంద్రశేఖర్‌గౌడ్, కొత్త గంగరెడ్డి, తాళ్ళపల్లి శ్రీనివాస్‌గౌడ్, పాల్గొన్నారు.

బియ్యం అందజేత

గన్నేరువరం: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బోయిని లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల సభ్యులు ఆదివారం పరామర్శించారు. అనంతరం యాభై కిలోల బియ్యం అందజేశారు.

బతుకమ్మ చీరలు పంపిణీ


ఇల్లందకుంట: మండలంలోని రాచపల్లి గ్రామంలో బతుకమ్మ చీరలను సర్పంచ్ లక్ష్మి పంపిణీ చేశారు. కార్యక్రమంలో లాల్ మహ్మద్, వార్డు సభ్యులు నగేశ్ గుప్తి, రంగారెడ్డి, శ్రీనివాస్, నాయకులు బీరయ్య, డీలర్ వెంకట్రాజం పాల్గొన్నారు.

గంగాధర: మండలంలోని నారాయణపూర్‌లో సర్పంచ్ ఎండీ నజీర్ ఆదివారం లబ్ధిదారులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

గంగాధర: దశాబ్దాలలుగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కురుమ సంఘం చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షుడు ఒగ్గ మల్లేశం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయం ఆవరణలో ఆదివారం సంఘం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, గొర్రెల కాపరులకు పెన్షన్‌తో పాటు బీమా సౌకర్యం కల్పించాలని, గొర్రెలు మేతకు ప్రతి గ్రామంలో ఐదెకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని, గొర్రెల పంపిణీ పథకాన్ని నగదు బదిలీ పథకంగా మార్పు చేయాలన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాంలీలాను విజయవంతం చేయండి



చొప్పదండి: చొప్పదండిలోని క్రీడా మైదానంలో విజయదశమిని పురస్కరించుకొని 23న నిర్వహించే రాంలీలాను విజయవంతం చేయాలని విశ్వహిందు పరిషత్ మండల శాఖ అధ్యక్షుడు పడకంటి కృష్ణ, రాంలీల ఉత్సవ సమితి కన్వీనర్ కటుకం మహేశ్ కోరారు. పట్టణంలో ఆదివారం ఉత్సవ సమితి సభ్యులు సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. హిందు సమాజ సంఘటన కోసం నిర్వహించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ స్వాభిమానం చాటుకోవాలన్నారు. కార్యక్రమంలో చేపూరి సత్యనారాయణ, మొగిలి రమేశ్, ఎన్నం మునిందర్, దండె లింగయ్య, కొత్తపల్లి శ్రీనివాస్, బత్తిని ప్రశాంత్, తాడూరి రామకృష్ణ, గుర్రం సమర్, రొడ్డవేని రాజు, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా :
9951602933, 9951602958, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : ముండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : ప్రశాంత్ - 7331119941
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899